19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 04 జులై 2025 పేజీలు : 8

## ఖర్గే సభకు భారీగా తరలి రావాలి : ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి తిమ్మాపూర్ జూలై 03:** జై బావు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే హాజరుకానున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతోపాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీశ్రేణులను సన్నద్ధం చేయడం కోసం ఈ సభను నిర్వహిస్తున్నందున అందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. క్షేత్ర స్థాయిల్లో పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలతో మల్లికార్జున ఖర్గే నేరుగా మాట్లాడుతారని, పార్టీని సంస్థగతంగా మరింత బలోపేతం చేసి, ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే విషయాలతోపాటు అందుకు తీసుకోవల్సిన చర్యలపై పార్టీ శ్రేణలకు ఖర్గే దిశా నిర్దేశం చేయనున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల తీరు తెన్నులపై పార్టీ శ్రేణులతో చర్చించడంతో పాటు, ప్రజా సంక్షేమ పథకాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి తదితర అంశాలపై పార్టీ శ్రేణులకు సూచనలు, సలహాలు అందించనున్నట్లు తెలిపారు.

### సీజనల్ వ్యాధుల పట్ల
## అప్రమత్తంగా ఉండాలి

### -జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 3 :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో సీజనల్ వ్యాధులపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వల్న బుల్ పాపులేషన్ గుర్తించి టిబి స్క్రీనింగ్ చేసి పాజిటివ్ గా నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించాల న్నారు. గత ఏడాది సమర్థవంతంగా, సమన్వయంతో పని చేసి డెంగ్యూ, సీజనల్ వ్యాధులను ఎదుర్కోనడం సఫలీకృతమ య్యామని, ఇంటింటికి తిరిగి ఫీవర్ నిర్వహించాలని, ప్రతి రోజు డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు దోమల నివారణ ఫాగింగ్ మిషన్లు సిద్ధంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్, పాఠశాలల పరిసరాల్లో పరిశు భ్రత పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. వర దల సమయంలో ముంపు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను తరలించడానికి సురక్షిత ప్రాంతాలను గుర్తించాలన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధికారి డా.ఎన్. శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డా.ఏ. శ్రీనివాస్, డా. జైపాల్ రెడ్డి, వైద్యాధి కారులు,ఏఎంవో సత్యనారాయణ, డిపివో రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్, తరాల శంకర్, వైద్యారోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విపత్తు సమయంలో
## "ఆపద మిత్ర" వాలంటీర్లు ముందుండాలి

### -కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 3:** ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, దుర్ఘటన సమయంలో ప్రజలను రక్షించేందుకు ఆపద మిత్ర వాలంటీర్లు ముందుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రెవిన్యూ శాఖ విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా లోని 120 మంది డిగ్రీ విద్యార్థులు, ఎన్. సి. సి వాలంటీర్లకు 12 రోజుల పాటు ఇవ్వనున్న ఆపదమిత్ర శిక్షణను గురు వారం బీసీ స్టడీ సర్కిల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అవగాహన లేకపోవడం వల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదం జరిగే అవకాశాలను ముందు గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం చాలా ముఖ్యమని అన్నారు. ప్రమాదాలు ఎదుర్కునేందుకు మొదటిదఫాలో గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ విజయవంతంగా పూర్తి చేసి నట్లు తెలిపారు. రెండవ దఫాలో డిగ్రీ కళాశాల స్థాయి, ఎన్. సి. సి విద్యార్థు లకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఆపదమిత్ర శిక్షణలో భాగంగా ఫైర్, పోలీస్, పంచాయతీరాజ్, వైద్యశాఖ, పశుసంవర్ధక శాఖ, సైబర్ తదితర అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క పాటు, అగ్నిప్రమాదం, సిపిఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకో వాల్సిన చర్యలపై శిక్షణను ఇవ్వనున్నా మని అన్నారు.ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఆపదమిత్ర శిక్షణ తీసుకున్న వారు ప్రమాదాల నివారణకు ముందుంటారని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన ఆపదమిత్ర శిక్షణ వల్ల తమను రక్షించుకోవడంతో పాటు పది మంది ప్రాణాలు కాపాడగలరని పేర్కొన్నారు. శిక్షణకు హాజరైన వారు నేర్చుకున్న నైపుణ్యాలను, మెళకువలను మరో పదిమందికి నేర్పించాలని సూచించారు. ఆపద ఎప్పుడైనా రావచ్చని, ఆ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో
## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**చురకలు ప్రతి నిధి ఎల్లారెడ్డిపేట జులై 03 :** జిల్లాలోని పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కు మార్ ఝా గురు వా రం సాయంత్రం ఆక స్మికంగా తనిఖీ చేశా రు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల గురుకుల వసతి గృహం, పెద్దూర్ లోని మహాత్మా జ్యోతి భాపూలే వసతి గృహం, మండేపల్లిలోని బాలుర హాస్టల్, సిరిసిల్ల లోని మహాత్మా జ్యోతి భాపూలే బాలికల వసతి గృహం, తంగళ్ళపల్లి మండలంలోని మైనారిటీ సంక్షేమ శాఖ బాలికల వసతి, బద్దెనపల్లి లోని బాలికల ఎస్సీ వసతి గృహంలకు కలెక్టర్ చేరుకొని ముందుగా ఆయా హాస్టళ్ల పరిసరాలు, కిచెన్, నిలువ చేసిన ఆహార పదార్థాలు, పండ్లు, కూరగా యలు, బియ్యం, త్రాగు నీరు, తదితర అంశాలు తనిఖీ చేస్తున్నారు.

## కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలి

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని )జూలై 3 :** రామగుండం కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ రెండవ రోజు పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును ఈ రామగుండము పోలీస్ కమీషనర్ అంబ ర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా పరిశీలిం చారు. మొదటగా సీపీ పోలీసు జాగిలా ల నుండి గౌరవ వందనం అందుకున్న తరువాత జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. బాంబు డిస్పోజల్ ముఖ్య మైన ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని, అనుమానస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప వస్తువులను ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని బీడీ టీమ్ సిబ్బంది చేసి చూపించడం జరిగింది. సీపీ మాట్లాడుతూ... పోలీసు అధికారు లు, సిబ్బందిలో సామర్థ్యం, ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని తెలిపారు. కాళేశ్వరం జోన్ స్థాయి డ్యూటీ మీట్ లో 91 మంది అధికారులు, సిబ్బంది కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పాల్గొని వారు కనబరిచిన తమ ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహింబడే తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసీపీ ఎమ్ రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, పాల్గొన్నారు.

## దొరికిన ఫోన్‌ను బాధితుడికి అందజేసిన కరీంనగర్ రూరల్ పోలీసులు



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూలై 3 :** కరీంనగర్ రూరల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కనుగొని బాధితుడికి అందజేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. సప్తగిరి కాలనీకి చెందిన అబ్దుల్ రెహమాన్ తన ఫోన్ ను పోగొట్టుకున్నారు. వెంటనే ఆయన రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన రూరల్ పోలీసులు, సిఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్ ఆచూకీని గుర్తించేందుకు కృషి చేశారు. ఈ టెక్నాలజీ సహాయంతో పోగొట్టుకున్న ఫోన్ కశ్మీర్‌గడ్డ లో ఉన్నట్లు గుర్తించారు. ఫోన్ ఉన్న ప్రదేశాన్ని పక్కాగా గుర్తించిన పోలీసులు, దానిని తిరిగి పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు.గురువారం రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి పోగొట్టుకున్న ఫోన్‌ను దాని యజమాని అబ్దుల్ రెహమాన్‌కు తిరిగి అప్పగించారు. తన ఫోన్ తిరిగి లభించినందుకు అబ్దుల్ రెహమాన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో విశేష కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్టీసీ బస్సులను తీర్థయాత్రలకు సద్వినియోగం చేసుకోండి.

### -కానిపాకంకు 8న సూపర్ లగ్జరీ బస్సు
### -మంథని డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 03: ప్రయాణికులు ఆర్టీసీ బస్సు ను సద్వినియోగం చేసుకొని తీర్థయాత్రలకు వెళ్లే అవకాశం ఆర్టీసీ కల్పిస్తుందని మంథని డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా కాణిపాకం కు ఆషాఢ శుక్ల పౌర్ణమి (గురుపౌర్ణమి)పురస్కరించుకొని ఈ నెల 8న సాయంత్రం 3గం.లకు మంథని నుంచి అరుణాచల గిరి ప్రదక్షిణ యాత్రకు మంథని డిపోకు చెందిన లగ్జరీ బస్సును ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ మంథని డిపో మేనేజర్ వి శ్రావణ్ కుమార్ తెలిపారు. మంథని డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సాయంత్రం 3గం.లకు మంథని బస్ స్టేషన్ నుంచి బయలుదేరి, పెద్దపల్లి, కరీంనగర్, హైదరాబాద్ మీదుగా కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 9న రాత్రి వరకు అరుణాచలం చేరుకుంటుందన్నారు. 10న సాయంత్రం అరుణాచలంలో బయలుదేరి 11న ఉదయం గద్వాల జోగులాంబ టెంపుల్కు చేరుకుంటుందన్నారు. అమ్మవారి దర్శన అనంతరం, గద్వాల నుండి బయలుదేరి, సాయంత్రం హైదరాబాద్, కరీంనగర్, పెద్దపల్లి మీదుగా తిరిగి మంథనికి చేరుకుంటుందన్నారు. ఈ సూపర్ లగ్జరీకి పెద్దలకు రూ. 5,040, పిల్లలకు రూ.3,790, పెద్దపల్లి నుండి పెద్దలకు రూ. 4,940, పిల్లలకు రూ. 3, 720గా బస్సు చార్జీలను నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగి ఈ యాత్రకు వెళ్లాలనుకునే ప్రయాణికుల కోసం బుకింగ్ సౌకర్యం సైతం కల్పించినట్లు పేర్కొన్నారు. అడ్వాన్స్ బుకింగ్ కోసం 9959225923, 94913241720 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## ఎంపీడీవోను సత్కరించిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు

**వెల్గటూర్,జూలై03(చురకలు న్యూస్):**వెల్గటూర్ ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు చేపట్టిన జక్కుల శ్రీనివాస్ ను మండల ఫీల్డ్ అసిస్టెంట్(క్షేత్ర సహాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్ నూతనగా ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో ను మండల ఫీల్డ్ అసిస్టెంట్ లు అభినందించి శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం జిల్లా కోశాదికారి కాసం సంతోష్ ,మండల ఫీల్డ్ అసిస్టెంట్ ల సంఘం గౌరవ అధ్యక్షుడు గోళ్ళ సత్తయ్య,బాకీ రమేష్,తనుగుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సభను విజయవంతం చేద్దాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 3:** హైదరాబాదులోనీ లాల్ బహదూర్ స్టేడియంలో శుక్రవారం జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకులతో మల్లికార్జున్ ఖర్గే నిర్వహించే సభకు భారీ ఎత్తునతల్లి రావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు పిలుపునిచ్చారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరయ్యే ఈ సభకుగ్రామ స్థాయి నేతలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. ఈ మేరకు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝూన్సీ రెడ్డి పి పి సి సి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ తో కలిసి దుద్దిల్ల శ్రీను బాబు మీడియా తో మాట్లాడుతూ గ్రామ స్థాయి కార్యకర్తలతో నేరుగా మాట్లాడాలనే ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి నియోజవర్గం నుంచి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన సంఖ్యలో క్షేత్ర స్థాయి కార్యకర్తలను తరలిస్తామని అన్నారు.ఈ సమావేశములో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అపరిచితులు ఓటిపి అడిగితే చెప్పకూడదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 3.** అపరిచితులు ఓటీపీ అడిగితే చెప్పకూడదని అలాగే ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వకూ డదని ప్రజలు నకిలీ యాప్ లతో మోస పోవద్దని రామగిరి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామం లో గల చావడి వద్ద ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ లకు బయటి నుండి మెసేజ్లు వస్తున్నాయని అటువంటి మెసేజ్లు ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. వాట్సాప్ ద్వారా వచ్చే వాటిని క్లిక్ చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే సమాచారం ఇవ్వకూడదని పేర్కొన్నారు. నేడు బ్యాంకు పేరుతో ఎందరో మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి అడిగితే మాత్రం చెప్పకూడదని అన్నారు. సైబర్ క్రైమ్ లు పెరిగిపో యాయని సైబర్ మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

# పదవీవిరమణ పొందినా.. వైద్య సేవలు మరువని డాక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 03 :** పదవి విరమణ పొందిన వైద్య సేవలు మరువకుండా పిల్లల వైద్య నిపుణులుగా డాక్టర్ అమరేందర్ రెడ్డి. కొనసాగుతున్నారు, డాక్టర్ అమరేందర్ రెడ్డి తండ్రి అలిగి రెడ్డి కిషన్ రెడ్డి కరీంనగర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి ప్రజలకు సేవలందించిన మహానీయుడు. ఆయన కుమారుడు అమరేందర్ రెడ్డి ఉన్నత చదువులు చదివి డాక్టర్ వృత్తి ని చేపట్టారు,సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ లో పిల్లల వైద్యని పుణులుగా, మెడికల్ సూపరిండెండెంట్గా కొనసాగారు. అనంతరం ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ వైద్యశాలలో 8 సంవత్సరాల పాటు మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించారు. ఉమ్మడి ఎల్లారెడ్డిపేట మండలంలో గర్జనపల్లి, వీర్నపల్లి, మద్దిమల్ల, రంగంపేట, కంచర్ల మారు మూల గ్రామాలలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. అదేవిధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు రికార్డ్ స్థాయిలో చేసి ఎల్లారెడ్డిపేట మండలాన్ని మొదటి స్థానంలో నిలిపి బెస్ట్ డాక్టర్ గా అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రం, మెమొంటో అందుకు న్నారు. పదవి విరమణ పొందిన తర్వాత ప్రస్తుతం పిల్లల వైద్యనిపుణు లుగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సొంతంగా పిల్లల వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చారు.

# అభివృద్ధి పనులపై ప్రాజెక్టుల వారిగా పూర్తి వివరాలు ఇవ్వాలి



**కరీంనగర్, జూలై 3(చురకలు):** కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పనులు పూర్తైనవి. కొనసాగుతున్న అభివృద్ధి పనుల పై ప్రాజెక్టుల వారిగా పూర్తి వివరాలను అధికారులు అందించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో చేపట్టిన 34 ప్రాజెక్టుల పనుల వారిగా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనులు పూర్తి చేసిన ప్రాజెక్టుల వివరాలతో పాటు ప్రస్తుతం అభివృద్ధి స్తాయిలో ఉన్న ప్రాజెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు సూచనలు చేసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ప్రస్తుతం కొనసాగుతున్న డిజిటల్ లైబ్రరీ భవనం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంటోల్ భవనం, బాలసధనం భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కోవాలని కోరారు. పూర్తైన ప్రాజెక్టుల పనుల్లో ఏమైన సమస్యలు ఉంటే వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరారు.ఈఈలు యాదగిరి, సంజీవ్ కుమార్, డీఈలు లచ్చిరెడ్డి ఓం ప్రకాష్, అయూబ్ ఖాన్, ఏఈలు సతీష్, గట్టు స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని యూరియ తిప్పలు

**-యూరియ కోసం తెల్లవారు జామునుండే పడిగాపులు**
**-సహకారసంఘం వద్ద పెద్దమెత్తంలో రైతులు**
**-యూరియ కొరత తీర్చాలని కోరుతున్న అన్నదాతలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంనట్నం జూలై (03) :** రైతులు మెక్కజోన్న,వరి నారు తదితర పంటలు వేసి దాదాపు నెల కావస్తున్నా తరుణంలో ప్రస్తుతం మెక్కజోన్న మెదటిదఫలో వేసెందు యురియ అవసం అవుతుంది.ఈమేరకు యురియ కోనుగోలు కోసం పడిగాపులు కాసి మరి యురియ ను తెచ్చుకోవడం కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నరు.వచ్చిన యురియ ను తీసుకునేందుకు వందలాది గా రైతులు గుమ్మిగుడి యురియ కోనుగోలు కోసం ప్రయత్నం చేయగా యురియ దొరకక పోవటం తో ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.జగిత్యాల జిల్లా



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని సహకార సంఘానికి బుధవారం రాత్రి 450 యూరియా బస్తాలు రాగ గురువారం తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో రైతులు సహకార సంఘం వద్దకు చేరుకున్నారు. సుమారు 550 మంది రైతులు ఉదయం 6 గంటల నుంచి పడిగాపులు కాస్తున్నారు. అయితే సహకార సంఘం నిర్వాహకులు ఒక్కొక్క రైతుకు మూడు బస్తాల చొప్పున యూరియాను అందించడంతో దొరకనివారు నిరాశతో వెనుతిరిగారు.మొక్కజొన్న పంటకు మందు పెట్టే సమయం మించిపోతున్నా యూరియ లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి రైతులకు కావలసిన యూరియాను అందుబాటులోఉంచాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**యూరియా కోరత లేకుండా చుదాలి**



**ఎలేటీ చిన్న రెడ్డి మాజీ మండల కోప్షన్ సభ్యులు**

మెక్కజోన్న కు మెదటీ దఫ లో యురియ వేసెందు రైతులకు మండలం లోని గ్రామలలో యురియ కోరత లేకుండా అదికారులు చుసి సహకారసంఘం లలో అందుబాటులో ఉంచేల చూడాలి.

**అవసరం ఉన్నంత వరకే యూరియ కొనుగోలు చేయాలి**



**అకు రాజ్ కుమార్ ఇబ్రహీంనట్నం మండల వ్యవసాయ అధికారి**

మండలంలో యూరియా కొరత లేదు.ఇప్పటికే 800 మెట్రిక్ టన్నుల యూరియ రైతులకి అందుబాటులో ఉంచడం జరిగిందని,రైతులు కూడా తమకు అవసరం ఉన్నంతవరకే యూరియ కొనుగోలు చేయాలి సీజన్ కు మొత్తం అవసరమైన యూరియని ఒకేసారి కొనుగోలు చేయకుండా అవసరానికి తగినట్లు తీసుకోవాలి.

# నానో యూరియ వైపు రైతులు మొగ్గు చూపాలి

**-రూపాయలు 500లకే నానో యూరియ,ఎకరానికి పిచకారి**
**-రైతులకు అందుబాటులోకి తెచ్చిన ఇబ్రహింపట్నం సహకారసంఘం**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (03) :** రైతులు యురియ కోసం ఇబ్బందులు పడకుండ ఉండేందుకు తమ వేసిన పంటల కు అధునాతన పరిజ్ఞానంతో డ్రోన్ ద్వారా నానో యురియ,నానో డిఏపి పిచికారి చేసేందుకు రైతులకు రసాయ యత్రన్ని ఇబ్రహిం పట్నం సహకారసంఘం అందుబాటులో కి తెచి రైతు పంటలకు రక్షణగా నిలు స్తోంది.జగిత్యాల జిల్లా ఇబ్రహీపట్నం మండలకేంద్రం లోని సహకారసంఘం



ఇఫో కో కంపిని ద్వారా డ్రోన్ తిసుకోని ఇబ్రహింపట్నం సహకారసంఘం పరిధిలోని వర్షకోండ, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, డబ్బ,కోమటికోండాపూర్, ఎర్దండి,ములరాంపూర్,బర్దిపూర్ గ్రామల లోని రైతులకోసం సహకారసంఘ చైర్మన్ బద్దం గోపి,పాలకవర్గం తిర్మణం తో రైతులకోసం రుపాయలు 5 వంద లు చెల్లిస్తే నానో యురియ తో పాటు ఎకరం మెక్కజోన్న తోటలో మందును పిచకారి చేస్తున్నట్లు సహకారసంఘ సిఇఓ మంత్రి సతిష్ తెలిపారు. యురియ కోరతతో ఇబ్బంది పడే అవసరం లేదని రైతులు మెక్కజోన్న పంట వేసి నెల అయితే ఈ అవకాశం ను వినియెగించుకోవాలన్నారు.పలు చోట్ల అవగాహన కోసం రైతుల పంటల కు పిచకారిచేస్తున్నట్లు సిఇఓ తెలిపారు.

**డ్రోన్ ద్వారా నానో యురియ పిచకారి**

**మంత్రి సతిష్ సహకారసంఘం**



**సిఇఓ ఇబ్రహింపట్నం**

రైతుల సౌకర్యం కోసం సహకార సంఘం అధ్వర్యం నానో యురియ, నానో డిఏపీ మెక్కజోన్న, వరి పైరుకు పిచకారి చేసెందుకు రుపాయలు 5 వందలు చెల్లిస్తే ఎకరం కు పిచకారి చేస్తున్నం డ్రోన్ కోసం చార్జింగ్ అటో సైతం అందుబాటులో ఉంటాయి రైతులు వినియెగించు కోవాలి.

## టిఆర్ఎంఎస్ వెల్గటూర్ మండల కార్యవర్గం ఎంపిక

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూలై 3 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ముదిరాజ్ కుల సంఘ సమా వేశం గురువారం మండల సంఘ అధ్య క్షులు రేగుల శంకర య్య అధ్యక్షతన వెల్గటూర్ లో జరిగింది.ఈ సమావేశా నికి ధర్మపురి నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బోయపోతుల వనిత శ్రీశైలం ముదిరాజ్ ముఖ్య అతిథిగా



పాల్గొని మాట్లాడుతూ ముది రాజ్ బీసీ ఏ ఆవశ్యకత గురించి వివరించారు.2 వేల కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు వల్ల ఉపయోగాల గురించి, ముదిరాజ్ కులస్తులకు ఆదాయ మార్గాలు మత్స్యశాఖసొసైటీలు చేపల సొసైటీలవల్ల లాభాల గురించి సంఘ సభ్యులను చైతన్యపరిచారు.అనంతరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు టిఆర్ఎంఎస్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించి అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్,ప్రధాన కార్యదర్శిగా,అన్నవేణి చంద్ర మౌళి ముదిరాజ్,రేగుల్ల బాపు,గడ్డం సత్తయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువుల అమ్మకాలు ఈ పాస్ ద్వారానే చేపట్టాలి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (03) :** ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ ఎరువులు ఈ పాస్ ద్వారా నే అమ్మకాలు చేపట్టాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తనిఖీ చేశారు. దుకాణం లో ఉన్న ఎరువుల వివరాలు, బిల్ బుక్స్ రిజిస్టర్, ఈపాస్ మిషన్ లో అమ్మకాలు పరిశీలించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు ఎరువుల తప్పకుండా ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేపట్టాలని డిలర్ లకు సుచనలు చేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే సంజయ్ భూమిపూజ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ -డబ్బా గ్రామాల మధ్యలోఉన్న మిని కల్వర్టు నిర్మాణం కోసం గురువారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్థానిక నాయకుల తో కలిసి భుమిపుజ చేశారు. భీఆర్ ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి నిధులు రుపాయలు 1.50 లక్షలతో నిర్మించబోయే పనులకు భుమి పుజ చేసి శంకుస్థాపన చేశారు.అనతరం ప్రోసిడీంగ్ ప్రతలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,నేమురి సత్యనారాయణ, ఎలేటి చిన్నారెడ్డి,దోంతుల తుక్కరాం, మామిడి సురేష్ రెడ్డి, దోమకొండ చిన్న రాజన్న,పుప్పాల నర్సయ్య, లక్ష్మణ్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత మహర్షికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (03) :** ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ సంస్థ వారు నిర్వహించిన సర్వే లో బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డుఅందుకున్న మెట్ పల్లి పటణ నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ ప్రిన్సిపల్ వేముల మహర్షి ఎంపిక కావడం పట్ల గురువారం ఇబ్రహీంపట్నం మండల పద్మశాలి కార్యవర్గం తరపున మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చాట్ల గణేష్ , వర్ష కొండ పద్మశాలి సంఘం అధ్యక్షులు మామిడాల వరప్రసాద్ లు సంఘస్తులతో కలిసి శాలువతో సన్మానించిఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని చెప్పేసి కార్యవర్గ సభ్యులు ఆకాంక్షిస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో చిలువేరి శ్రీనివాస్ , సింగాని మారుతి, గురుడు గంగాధర్, కంఠం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుక - త్యాగానికి ప్రతీకగా ఏడవ రోజు ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జులై ,03 :** త్యాగానికి, ధర్మానికి ప్రతీకగా భావించే మొహరం ఉత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. 14వ శతాబ్దంలో కర్బల యుద్ధంలో శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి గుర్తుగా ప్రతి ఏటా మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ప్రజల మధ్య ఇది పీరీల పండుగ అనే పేరుతో ప్రసిద్ధి చెందింది .తొమ్మిది రోజులపాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజు ఉదుపోగలు పీరీలకు సమర్పించడం,ఊరేగింపులు నిర్వహించడం విశేషంగా ఉంటాయి. ముఖ్యంగా మౌజం ఇంటి నుండి ప్రారంభమయ్యే పీర్ల ఊరేగింపు ఊరంతా తిరుగుతుంది. పీరీల ఏర్పాటు కోసం ఎంచుకున్న స్థలాన్ని అసురకాన్గా పిలుస్తారు. అక్కడ పెద్ద గోతిని తవ్వి, అందులో నిత్యం కట్టేలు కాల్చి, కొలిమిలా మార్చిన నిప్పులలోంచి పీరీలను ఎత్తుకొని తిరుగడం, అసేతుల హారతి, కాళ్ల గజ్జల సమాధి వంటి సంప్రదాయ పద్ధతులు ప్రజల భక్తిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ పండుగలో మత, కుల భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతున్నారు. పీరీల పండుగ అనేది ఊరిలో ఉన్న పేగుబంధాన్ని పెనువేసే పండుగగా భావిస్తారు. ఈరోజు ప్రత్యేకంగా పులి వేషధారణలో వాడవాడల తిరుగుతూ డప్పు చప్పులతో భక్తిని చాటుకుంటూ, ప్రజలకు ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ గోరుమంతుల ఆధ్వర్యంలో పవన్, కైలాసపతి, లక్ష్మీనారాయణ, జలంధర్, శివ, లోకేష్, రాజేష్, యశ్వంత్, రంజిత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

### బాధ్యతగా యుతంగా పనిచేసే

## అధికారుల సేవల చిరస్మరణీయం

**-సాంబరి చంద్రశేఖర్ పదవి విరమణలో జగిత్యాల జిల్లా జెడ్పిసిఇఓ గౌతమ్ రెడ్డి**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (03) :** బాధ్యతగా యుతంగా పనిచేసే అధికారుల సేవల చిరస్మరణియంగా మిగులుతాయని జగిత్యాల జిల్లా జెడ్పిసిఇఓ గౌతమ్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యలయంలో ఎంపిడిఓగా పదవివిరమణ పోంధిన సాంబరి చంద్రశేఖర్ కు విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీసిఇఓ గౌతమ్ రెడ్డి, డిఆర్ డిఓ పిడీ రఘు వరణ్,డిపిఓ మధన్ మెహన్ లు మాట్లాడుతు ప్రజలతో పాటు ,కిందిస్థాయి సిబ్బంది తో కలిసి చంద్రశేఖర్ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశారని కోనియాడారు. అనంతరం శాలువా పూలమాలలకు సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవోవి రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 3 :** జగిత్యాల పట్టణంలోని సాయినగర్ కు చెందిన మామిడాల వెన్నెల అనే నిరుపేద విద్యార్థిని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ చదువు కొనసాగించలేని పరిస్థితిలో ఉందనే విషయాన్ని తెలుసుకున్న జగిత్యాల శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు ఆమెకు అండగా నిలిచారు. గురువారం మామిడాల వెన్నెల చదువుకు శ్రీసత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో రూ. 40వేల ఆర్థిక సహాయాన్ని సమితిసభ్యులు అందించారు .ఈ కార్యక్రమంలో కన్వీనర్ బట్టు రాజేందర్,చిటుమల్ల లక్ష్మినారాయణ, అర్వపల్లి ఆనంద్, ఎన్నాకుల అశోక్, వంగల లక్ష్మినారాయణ,గుండ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 3 :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయి నాయకులతో కలిసి జరిగే ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే సమావేశ బహిరంగ సభను విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగే ఈ చారిత్రాత్మక సమావేశానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసినందుకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభలో పాల్గొని అధ్యక్షులు ఖర్గే సందేశాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 3 :** వయో వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో చట్టం పకడ్బందీగా అమలవుతున్నదని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతను పదోన్నతి పొందిన సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వయోధికుల కేసుల పరిష్కారంలో హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు చేస్తున్న కృషిని అభినందించారు. వయో వృద్ధులను వేధిస్తే చట్ట ప్రకారము చర్యలు ఉంటాయన్నారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు అ పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, దిండిగాల విఠల్,నాయిని సంజీవ రావు, ఎం.డి.జాఫర్, జిల్లా,డివిజన్,మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పైడిపల్లిలో సీపీఐ మండల మహాసభ




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 3 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో సిపిఐ 8 వ మండల మహాసభ గురువారం జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యుడుఎరుగురాల భూమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూకాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీల ను అమలుచేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్తాయిలో రైతుల రుణాలను మాఫీ చేయాలని, ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇండ్లు మంజూరి చేయాలని కోరారు. ఈ సమావేశంలో దుడ్డేల మల్లేశ్ ను సీపీఐ మండల కన్వీనర్ గా మండల సహాయ కన్వీనర్ గా గంగుల ప్రసాద్, మండల కోశాదికారిగా గంగాధరి తిరుపతి ని నియమిం చారు. ఈ కార్యక్రమంలో సంగ ఐలయ్య, నక్క మొగిలి, అడ్డి సేర్ల మహేష్,అలిశెట్టి మొండ య్య,ఉడుత మల్లేశం, జుర్రు తిరుపతి, నక్క గంగన్న, సింగం బాణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కుల సంఘం మండల కమిటీ ఎన్నిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 3 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ముదిరాజ్ కుల సంఘ అధ్యక్షులుగా రేగుల శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని గ్రామాల అధ్యక్షులు ఆయనను ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షులు గా కొలకాని శంకరయ్య,ప్రధాన కార్యదర్శి అన్నవేణి తిరుపతి, కోశాధికారి మిర్యాల మల్లేశం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లోమండల ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ మండల ప్రధాన కార్యదర్శికి సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల ఐజెయు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డబ్బా గ్రామానికి చెందిన నేమూరి ఏసురత్నం ను గురువారం మిత్రబృందం సభ్యులు శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉత్తమ పదవులు పొందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కంటం రమేష్, విడిసి చైర్మన్ జాన శంకర్, గోపి రాజేందర్, గుండు రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య రాజేందర్, డాక్టర్ శ్రీధర్, దేవిలాల్, నేరెళ్ల సుభాష్ గౌడ్, రాడే శ్రీనివాస్, ఓల్లాడపు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 3 :** జగిత్యాల పట్టణానికి చెందిన పులి నిర్మల బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతంతో బాధపడుతూ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరింది. గురువారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ వైద్యులతో మాట్లాడి చికిత్స పొందుతున్న పులి నిర్మలకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు.

# పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్**





**చురకలు విలేకరి, కోరుట్ల, జులై 3** : పారిశుద్ధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం కోరుట్ల పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పించాలని, హోమ్ కంపోస్టింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు ప్రచారం నిర్వహించాలని సూచించారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి, భవన నిర్మాణ వ్యర్థాలతో ఆ గుంతలను పూడ్చి దోమల పెరుగుదల నివారించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్ కుమార్, లక్ష్మీ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రమ్య, ఆర్.ఐ క్రాంతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన టియుడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 3 :**

టియుడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సంజీవరాజు, కార్యదర్శి మెన్నేని రవీంద్రరావుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాలను మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాగం రమేష్, ఉత్తం మహేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు మాకు రాజలింగం, గుగ్గిల సత్యనారాయణ, ములకల రాజేష్, వేముల కృష్ణకుమార్, ఎండి ఆజం, కడలి మోహన్ రావు, గోపని నరేందర్ రావు, అట్లా నగేష్, కొప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మలేసియా సదస్సుకు జగిత్యాల జిల్లా వాసి

**-గల్ఫ్ కార్మికుల స్థితిగతులపై అంతర్జాతీయ సదస్సు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 3 :** మలేషియా రాజధాని కౌలాలంపూర్ లో జరుగుతున్న వలస కార్మికుల అంతర్జాతీయ సదస్సుకు జగిత్యాల జిల్లావాసి, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి హాజరవుతున్నారు. ఈ నెల 4, 5, 6 తేదీలలో బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యుఐ) అనే అంతర్జాతీయ కార్మిక సమాఖ్య, గ్లోబల్ ఆర్గనైజింగ్ అకాడమీ (జిఓఏ) సంయుక్తంగా మూడు రోజుల వలస కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నది. కార్మికుల వలసలు పెద్ద ఎత్తున జరుగుతున్న ఆసియా, గల్ఫ్ దేశాల పరిస్థితులపై చర్చ జరుగుతుందని రాజిరెడ్డి తెలిపారు. నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మలేషియా, గల్ఫ్ దేశాల ప్రతినిధులు, కార్మికులను పంపే దేశాలు, ఉద్యోగాలు ఇచ్చే దేశాల మధ్య సమన్వయం గురించి ప్రత్యక్ష చర్చలు జరుపుతారని ఆయన తెలిపారు.

# కమాన్‌పూర్ మండల బిజెపి కమిటీ వీరే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జులై 3 :** కమాన్ పూర్ మండల బిజెపి కమిటీని గురువారం మంథని నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా వారి పేర్లను పాత్రికేయులకు తెలియజేయడం జరిగింది. పేర్లను ప్రకటిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు.కమాన్ పూర్ మండల బిజెపి అధ్యక్షునిగా కొయ్యడ సతీష్ గతంలోనే నియమించగా ప్రస్తుతం కమిటీ ఇలా ఉంది ఉపాధ్యక్షులుగా బర్ల సదానందం (జూలపల్లి) బుధర్తి శ్రీనివాస్( నాగారం).కొమ్ము శ్రీనివాస్ ( కమాన్‌పూర్)పిల్లి చంద్రయ్య (గుండారం) ప్రధాన కార్యదర్శులుగా పంతకాని విశ్వతేజ (నాగారం) పెద్దపల్లి శ్యాం సుందర్ (కమాన్ పూర్) కార్యదర్శులుగా మూర ప్రశాంత్ ఇరుగు (సిద్ది పల్లె )ఇరుగు రాళ్ల శ్రీనివాస్ (జూలపల్లి)అగ్గి శ్రావణ్( పేరా పల్లి) ఈ కమిటీని చందుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. మరిన్ని కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్త బిజెపి గెలుపునకు కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలని సునీల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట శంకర్, మచ్చగిరి రాము, జగేపల్లి అజయ్ ,మల్లారపు అరుణ్,జంగేపల్లి కనకయ్య పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి టీయూబ్ల్యూజే ఆహ్వానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 3 :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా 3వ మహాసభ ఈనెల 9 న జరుగుతుందని మహాసభకు హాజరు కావాలని కోరుతూ సంఘ నేతలు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు.జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్లో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే (ఐజెయు) మూడవ మహాసభ పట్టణంలోని సుమంగళి గార్డెన్ లో జరగనుందని జిల్లా టియుడబ్ల్యూజే (ఐజెయు) ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించారు. జీవన్ రెడ్డిని కలిసిన వారిలో యూనియన్ నాయకులు చీటి శ్రీనివాస్ రావు, బొడ్డుపెల్లి అంజయ్య, సిరిసిల్ల వేణుగోపాల్, అలిశెట్టి మదన్ మోహన్, గడ్డల హరికృష్ణ, సులేమాన్ తదితరులున్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 3 :** ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం బోయినపల్లి మండలం విలాసాగరం గ్రామానికి చెందిన ఆలకొండ శ్రీవాణి కి ధర్మపురి గ్రామానికి చెందిన అలకొండ సమ్మయ్య 15 సంవత్సరాల క్రితంతో వివాహం జరిగింది. పెళ్లయిన కొత్తలో భార్యాభర్తల మధ్య గొడవలు జరుగగా, వాటిని పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకుని సాఫీగా సాగింది. శ్రీవాణి బుధవారం ఇంట్లో పిల్లలతో గొడవపడి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని క్షణికావేశంలో తన చీరతో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కి ఉరి వేసుకుందని, చుట్టుపక్కల వారు బంధువులు కిటికీ పలుగొట్టి ఇంట్లోకి వెళ్లి తీసి వెంటనే ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతురాలి తండ్రి సంపంగి నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

## మెట్‌పల్లి - వేములవాడ ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జులై 3 :** మెట్‌పల్లి పట్టణ డీపో నుండి మండలంలోని వెల్లుల్ల,జగ్గాసాగర్, ఆత్మకూరు,భూషణ్ రావుపేట, చింతకుంట మీదుగా వేములవాడ కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కు గురువారం బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ మెట్ పల్లీ డిపో నుంచి బస్సును ప్రారంభించి వేములవాడ దైవ దర్శనానికి భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుల్ల జగన్ గౌడ్,పీసు తిరుపతి రెడ్డి,డాకురి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెంచాలి

**-ధర్మపురి మండల విద్యాధికారి సీతాలక్ష్మీ**



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 3 :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచాలని మండల విద్యాధికారి సీతాలక్ష్మి అన్నారు గురువారం విద్య వనరుల కేంద్రంలో విద్యార్థుల నమోదు పై ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సీతా లక్ష్మి మాట్లాడుతూ 2025- 26 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక నమోదును సాధించి బడి ఈడు పిల్లలందరూ ఖచ్చితంగా పాఠశాలలో నమోదు కావాలని ప్రధాన ఉపాధ్యాయులకు తెలిపారు. మండలంలోని విద్యార్థులందరికీ కచ్చితంగా ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు ఉచిత ఏకరూప దుస్తులు అందించాలని, వివిధ పాఠశాలలో ఈ సంవత్సరం జరిగిన నమోదును సమీక్షించి సూచనలు చేశారు. అనంతరం మండలంలో అత్యధిక నమోదు సాధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మపురి, బాలికలు ఉన్నత పాఠశాల ధర్మపురి, ప్రాథమికోన్నత పాఠశాల రాయపట్నం, ప్రాథమిక పాఠశాల రాజారం ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ శంకరయ్య ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రభాకర్, మురళి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే షీ టీంకు సమాచారం ఇవ్వండి

**-షీ టీం ఎస్ ఐ లావణ్య**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 3 :** మహిళలను ఎవరైనా వేధిస్తే షీ టీంకు వెంటనే సమాచారం ఇవ్వాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు,గోదావరిఖని, అడ్డగుంట పల్లి లోని శ్రీరామ విద్యానికేతన్ హై స్కూల్, విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత,మౌనిక, సురేష్, మరియు హెడ్ మస్టర్ జ్యోతి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోవు రోజుల్లో తెలంగాణలో పాగా వేస్తాం

**-మంథని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 3 :** రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో విజయదుందువి మోగించి పాగా వేస్తుందని పెద్దపెల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు మంథని నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి ఆలయ ప్రాంగణంలో మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి సమావేశాన్ని నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే నూతనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నేతృత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుంది అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ పూర్తిస్థాయిలో గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సునీల్ రెడ్డి అన్నారు. గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను మోడీ చేస్తున్న ప్రజా ఉపయోగకరమైన పథకాలను ప్రజలకు వివరించే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి రాము, మట్ట శంకర్, జంగేపల్లి అజయ్, మల్లారపు అరుణ్, జంగేపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సారయ్యకి పరామర్శ : ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**చురకలు విలేఖరి వీణవంక జులై 03 :** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామ మాజీ సర్పంచ్ సారయ్యకి వార్డ్ మెంబర్ సంపత్ గత నెలలో వీణవంక మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం లో గాయాల పాలయ్యారు. మాజీ సర్పంచిని గురువారం హనుమకొండ లోని మాక్స్ కేర్ హాస్పిటల్ లో పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను సూచించారు. వీరి వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.



## డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జులై 3 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయ సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ నాయకులు గురువారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గన్నారపు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి చిటికేసి మహేష్ కుమార్, జిల్లా బాధ్యులు సొప్పరి శ్రీనివాస్, మండల బాధ్యులు కార్తీక్ పాల్గొన్నారు.

## నూతన బోర్లకు శంకుస్థాపన



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జులై 3 :** మెట్‌పల్లిలోని 24వ వార్డు లో పీరిలా మసిద్ వద్ద, 17వ వార్డు లో గోదా కటికె సంఘ భవనం వద్ద బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డి మంజూరు చేసిన నిధులు రూ. మూడు లక్షలతో ఏర్పాటు చేయనున్న నూతన బోర్లకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ సీఐకి సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 3 :** జగిత్యాల పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ ను గురువారం కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలతో మమేకమై శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సీఐ కరుణాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయుడు మండలోజు ప్రసాద్, వ్యాపారవేత్త రమేష్ రెడ్డి ఉన్నారు.

## దాడిని ఖండిస్తూ ఉద్యోగుల నిరసన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జులై 3 :** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై ఆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చేసిన దాడిని ఖండిస్తూ గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సూపర్వైజర్ వేముల హరికృష్ణ, సూపర్వైజర్ సురేందర్, కంప్యూటర్ ఆపరేటర్ బి సతీష్,ఎలిగేటి శ్రీనివాస్, నవీన్, విక్రమ్, వెంకట సాయి శ్రీకాంత్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డంపు యార్డు సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించండి

**-తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూలై 3 :** కరీంనగర్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ బ్రాండ్ ఇమేజ్ ను మరింత పెంచాలని, తద్వారా కరీంనగర్ ను ఒక ఐకాన్ లాగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు జిల్లా కలెక్టర్ ను కోరారు. నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని, రాష్ట్రంలోనే కరీంనగర్ కు మంచి గుర్తింపు తీసుకు రావాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లతో వచ్చి గురువారం కరీంనగర్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతినీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. కరీంనగర్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై సుదీర్ఘంగా జిల్లా కలెక్టర్తో చర్చిం చారు.వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.బైపాస్ రోడ్ లో ఉన్న డంపు యార్డు సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఐదు డివిజన్లకు సంబంధించిన ప్రజలు డంపు యార్డు ద్వారా వస్తున్న దుర్వాసనతో అనేక వ్యాధుల బారిన పడుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి రాజేందర్ తీసుకు వచ్చారు.ఈ సమస్య పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని రాజేందర్ రావు తెలిపారు.మన జిల్లా వాసి అయిన మధ్యప్రదేశ్లో పబ్లిక్ హెల్త్ సెక్రటరీగా పనిచేస్తున్న పరికి పండ్ల నరహరితోను ఈ విషయంలో మాట్లాడినట్లు పేర్కొన్నారు.ఇండోర్ కరీంనగర్ కంటే అధ్వానంగా ఉండేదని, డంప్ యార్డ్ సమస్య పరిష్కారానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టారని, వాటిని కరీంనగర్లో చేపట్టేందుకు ఒక సెమినార్ ఏర్పాటు చేస్తామని నరహరికి తెలిపానని పేర్కొన్నారు.అందుకు ఆయన స్పందించి తప్పకుండా వస్తాను అని హామీ ఇచ్చారని తెలిపారు. ఇండోర్లో చేపట్టిన ప్రయోగాలను కరీంనగర్లో చేపట్టి డంపు యార్డు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ కు వివరించారు. డంప్ యార్డ్ సమస్యపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఈ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అదేవిధంగా నగరంలో ప్రజలు తాగునీటి నీటికి ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఎల్ఎండి రిజర్వాయర్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన నీరు ఉందని,తాగునీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా, లీకేజీలు లేకుండా నీటిని సరఫరా చేయాలని రాజేందర్ రావు కోరారు. అదేవిధంగా ప్రతి వార్డులో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం నేపథ్యంలో ఆయా కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అనేక ఏళ్ల నుంచి తీగలగుట్టపల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయని దీంతో ఆసుపత్రులకు వచ్చే రోగులతో పాటు ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ కు రాజేందర్ రావు వివరించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు.అదేవిధంగా గతంలో మున్సిపల్లో పని చేసిన పలువురు కార్మికులను తొలగించారని వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని రాజేందర్ రావ్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇటీవల ముక్కుకు సంబంధించిన సమస్యపై జిల్లా కలెక్టర్ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నందుకు రాజేందర్ రావు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోవడం నిజంగా గ్రేట్ అని.. ప్రజలు కూడా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొందేందుకు మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని పెద్ద ఎత్తున వస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఈ విషయంలో అభినందించారని రాజేందర్ రావు గుర్తు చేశారు. రాజేందర్ రావు చెప్పిన సమస్యలు పై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ స్ఫూర్తితో వినూతలమైన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని రాజేందర్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆర్ష మల్లేశం, వైద్యుల అంజన్ కుమార్, ఆకుల నరసన్న, భూమా గౌడ్, కట్ల సతీష్, పడిశెట్టి భూమయ్య, మూల రవీందర్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, ముద్దసాని క్రాంతి, కామ్ రెడ్డి రామిరెడ్డి కంకణాల అనిల్ కొలగాని అనిల్ పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల స్వామి గౌడ్, సాయినీ తిరుపతి గౌడ్ బట్టు వరప్రసాద్ పత్తెం మోహన్, పట్టెం లక్ష్మీనారాయణ, బండి సాయి కృష్ణ, కల్వాల రామచందర్,సరిల్ల రతన్ రాజు గండి శ్యామ్,హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

# కందిసాగు రైతులకు సర్కార్ ప్రోత్సాహం

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 03 :** గన్నేరువరంలో రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి కంది సాగు చేస్తున్న రైతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకం కింద రైతులకు ఉచిత కంది విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కంది సాగు ప్రోత్సహించేందుకు రైతులకు ప్రభుత్వం ఉచితంగా కంది విత్తనాలు సరఫరా చేస్తున్నదని చెప్పారు. హైదరాబాద్లో కొత్తగా ఆవిష్కరించిన కంది వంగడం దేశ పప్పుదినుసుల రంగంలో మార్పులకు శ్రీకారం చుడుతుందన్నారు. కొత్తరకం కంది సాగుతో పంట దిగుబడులు పెరుగుతాయని, తద్వారా రైతులకు అధిక రాబడి వస్తుందని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మేలు రకం, నాణ్యమైన విత్తనాలతో సాగు చేయడం వల్ల ఆ పంటలకు ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడాల్సిన అవసరం ఉండదన్నారు. మోతాదుకు మించిన ఎరువులు, క్రిమిసంహారక మందుల వాడకాన్ని తగ్గించాలని, సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పోలాలలో పంట మార్పిడితో, లాభదాయకమైన వివిధ రకాల పంటలను వేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొత్తగా ఆవిష్కరించిన కంది సాగుతో రైతులకు అధిక లాభాలుంటాయని చెప్పారు. దిగుపడి పెరగడం వల్ల ఆదాయం అధికం వస్తుందన్నారు. కొత్తరకం కంది సాగుతో దిగుబడి పెరిగి రైతులు అదిక లాభాలు ఆర్జించవచ్చున్నారు. మార్కెట్ లో కందికి డిమాండ్ పెరుగుతోందని, అందుకు అనుగుణంగా కంది సాగు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ, ఒడిశా, కర్ణాటకలలో కొత్తరకం కంది వంగడంతో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా అద్భుత ఫలితాలు వచ్చాయని చెప్పారు. దీనికి పెట్టుబడితోపాటు ఎరువులు, నీటి వినియోగం తక్కువని, దిగుబడి ఎక్కువని చెప్పారు. ఏడాదికి మూడు పంటలు వేయవచ్చుని. రైతులు అధిక లాభాలు తెచ్చిపెట్టే కందిసాగుపై మక్కువ చూపాలని భాగ్యలక్ష్మి కోరారు. యన చెక్కుల రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా అదనపు సంచాలకుడు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మాతంగి అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 40 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 03 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన బినవేని దేవయ్య, తండ్రి ఎల్లయ్య తన ఇంటిలో అక్రమ రేషన్ బియ్యం కలిగి ఉన్నాడనే సమాచారం మేరకు అతని ఇంటిలో కెళ్ళి గురువారం తనిఖీ చేయగా అందాద 40 క్వింటాళ్ళ బియ్యం దాదాపు వాటి విలువ 40,000 వరకు ఉంటాయని వాటిని సీజ్ చేసి,నిందితుని యుక్తంగా పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి ఆరెస్ట్ చేసినట్టు ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి చేశారు,

## బిఎల్ఓలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలి

**-మంథని ఆర్డిఓ సురేష్**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్, జూలై 3 :** బి ఎల్ ఓ లు తమకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వర్తించాలని మంథని ఆర్డిఓ సురేష్ అన్నారు. గురువారం కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గల రైతు వేదికలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఆధ్వర్యంలో బి ఎల్ వో లకు ఒకరోజు శిక్షణను మాస్టర్ ట్రైనర్ మెరుగు రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా బిఎల్వోలకు ఈ నెల మూడో తేదీ నుండి 17వ తేదీ వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు నమోదు చేయాలని అలాగే ఎవరైనా ఊరు విడిచి వెళ్ళిపోతే వారి పేరును తొలగించాలని పేర్కొన్నారు. ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి పేర్లను సైతం తొలగించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారి ఇంటింటికి తిరుగుతూ సర్వే నిర్వహించి వారి వివరాలను సేకరించాలని ఎవరైనా నమోదు గాని వ్యక్తులు ఉంటే వారి పేర్లను ఓటర్ లిస్టులో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇనస్పెక్టర్ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి మాడ నర్సయ్యను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ నేతలు



**చురకలు ప్రతినిధి, హనుమకొండ జూలై 3 :** ఇటివల ప్రమాదవశాత్తు గాయపడిన హనుమకొండ టివి-5 విలేఖరి మాడ నర్సయ్యను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షులు టి.వి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ గురువారం ఆయన గృహంలో పరామర్శించారు. ఇటీవల హనుమకొండ పట్టణంలో ప్రమాదవశాత్తు గాయపడి గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందినట్లు తెలిపారు. వారి చేయి విరగడంతో డాక్టర్లు ఆపరేషన్ చేశారని,ఆయన ప్రస్తుతం హనుమకొండ స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు.మాడ నర్సయ్య త్వరగా కోలుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆశాభావం వ్యక్తం చేస్తుందని పేర్కొన్నారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో

# తీరిన ప్రభుత్వ మెడికల్ విద్యార్థుల కష్టాలు

**-విద్యార్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న యువనేత జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూలై 03 :** కరీంనగర్ జిల్లా ఆర్టిఏ మెంబర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ ఇటీవల కొత్తపల్లిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన సందర్భంగా విద్యార్థులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రధానంగా హాస్టల్ మేస్ కాంట్రాక్టర్ను మార్చాలని మరియు కళాశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అధిక వేగంతో వెళ్తున్న వాహనాల రాకపోకల నియంత్రణ కోసం భారీకేట్లు ఏర్పాటు చేయాలని విద్యార్థుల నుండి వచ్చిన వినతులపై స్పందించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ సమస్యల పరిష్కారం కోసం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, పడాల రాహుల్ నేతృత్వంలో సమస్యలపై అధ్యయనం చేసి కార్యాచరణ ప్రారంభించడం జరిగింది ఈ మేరకు కళాశాల మెస్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం పై విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు పట్ల అధికారులతో మాట్లాడి నేడు హాస్టల్ మెస్ కాంట్రాక్టర్ను మార్చడంతో పాటు విద్యార్థులకు న్యాయమైన ఆరోగ్యకరమైన భోజనం అందించే విధంగా ఏర్పాటు చేసినారు.అలాగే ఆర్టీసీ రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కళాశాల విద్యార్థులు చేసిన విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ ఆర్.ఎమ్ రాజు ని సంప్రదించి నేడు రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయడంతో పాటు అధిక వేగంతో ప్రయాణిస్తున్న వాహనాలను నియంత్రించేందుకు గాను పోలీస్ కమిషనర్ ని సంప్రదించి కళాశాల ప్రధాన ద్వారం వద్ద విద్యార్థుల సమక్షంలో భారీ కేట్లు ఏర్పాటు చేయడం జరిగింది. నేషనల్ డాక్టర్స్ డే రోజు జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఆర్టీఏ మెంబెర్ పడాల రాహుల్ వైద్య కళాశాల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ దృష్టి కి తీసుకువెళ్లడం జరిగింది అని చెప్పారు.ప్రభుత్వం తో చర్చించి మిగతా సమస్యలు నూతన హాస్టల్, అకాడమిక్ భవనం, రానున్న అకాడమిక్ ఇయర్ లో వచ్చే విద్యార్థుల కొరకు గోడౌన్ ను ఆధునాకరించి అందుబాటులో తీసుకురావాలి అని కోరారు.అకాడమిక్ భవనం కంటే ముందుగా హాస్టల్ భవన నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని, అలా చేయడం ద్వారా విద్యార్థులకు రవాణా సమస్య, మేస్ సమస్య, హాస్టల్ సమస్య శాశ్వతముగా పరిష్కారం అవుతుంది అని కలెక్టర్ ని కోరినామన్నారు.అలాగే నూతన ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలి అని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని కోరం అని అన్నారు.త్వరలోనే విద్యార్థులతో కూడిన డెలిగేషన్ తో కరీంనగర్ జిల్లా మంత్రి, రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ని కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల కృపా సాగర్, ప్రధాన కార్యదర్శి జప శ్రవణ్ రెడీ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు సుఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ రిప్‌ల హక్కులను కాపాడాలి



**-బిఎంఎస్ఆర్ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 3 :** మెడికల్ రిప్ ల హక్కులను కాపాడాలని బి.ఎం.ఎస్ ఆర్ఏ రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ అన్నారు. భారతీయ మెడికల్ అండ్ రిప్రజెంటే టివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ మెడికల్ రిప్ ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కి, కేంద్ర మంత్రి కి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. బి ఎంఎస్ఆర్ఏ కేంద్ర కమిటీ సూచించిన డిమాండ్‌లను సంపూర్ణంగా వినతి పత్రంలో వివరించడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో మెడికల్ రిప్రజెంటేటివ్స్ నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసు కోవాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కి 8 గంటల కచ్చితమైన పని విధానం అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఫార్మా కంపెనీల ఆగడాలను అరికట్టే విధంగా చట్ట పరమైన నియమాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు క్యాతం శ్రీనివాస్, మాదాసు విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# ఖర్గే బహిరంగ సభకు కలసి కట్టుగా తరలి వెళ్దాం

**-సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 3 :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే గారు పాల్గొనే బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళాలని సుడా చైర్మన్ పిలుపునిచ్చారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి సెల్స్ అధ్యక్షులు డివిజన్ల అధ్యక్షులు సీనియర్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులమంతా కలిసి కట్టుగా ఈ బహిరంగ సభకు తరలి వెళ్ళాలని బహిరంగ సభలో నాయకులు ఇచ్చిన సందేశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.అందరం ఎవరికి వారు ఏర్పాట్లు చేసుకున్నా అందరం కలిసి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండే తరలి వెళ్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,పంజాల స్వామి గౌడ్,మూల జైపాల్,కల్వల రాంచందర్,ఎండి చాంద్, నేహాల్, రమణారెడ్డి,మేకల నర్సయ్య,దండి రవీందర్,వరాల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకోవడం మన అందరి విధి



**ఛత్రపతి శివాజీ యువసేన 86,000/- ఆర్థిక సాయం చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగిపల్లి సతీష్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 3 :** ఆపదలో ఆదుకునే బాధ్యత మనందరిపై ఉందని చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జంగేపల్లి సతీష్ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి హనుమాన్ నగర్ కు చెందిన నగునూరి అనిల్ కి అనారోగ్యం కారణంగా హాస్పిటల్ లో చేరగా, మెదడులో రక్తం గడ్డ కట్టినది అని చికిత్స నిమిత్తం 4 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుంది అని వైద్యులు చెప్పారు. అప్పటికే 2 లక్షల వరకు అప్పు చేసి వైద్యం చేయించిన వారి తల్లితండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కాగా, వారి పరిస్థితి కి చలించిన చత్రపతి శివాజీ యువసేన తరుపున వారు, మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ... కార్యకర్తలు , మిత్రులు , కమాన్ పూర్ ప్రజలు , సోషల్ మీడియా ద్వారా అందరూ కలిసి జమ చేసిన రూపాయలు 86,000/- (ఎనబై ఆరు వెయ్యి) లను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షుడు జంగపెల్లి సతీష్ మాట్లాడుతూ పది, యాబై, వంద, వెయ్యి ఇలా సహాయం చేసిన ప్రతి ఒక్కరూ మనసుల్లో మానవత్వం ఇంకా బ్రతికే ఉందని వారు నిరూపిస్తున్నారు అని, ఇలాగే ఇలాంటి సహాయ కార్యక్రమాలు మును ముందు కూడా కొనసాగుతయని, సాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. , ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, , చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్ , నాయకులు గన్నవరపు రవి, మల్యాల శేఖర్, మోర ప్రశాంత్, జంగపెల్లి శ్రీనివాస్, రవి, మాదూరి చందు, కోలేటి సతీష్, మెరుగు కుమార్, కమ్మగోని అనిల్, తుండ్ల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, గుంజపడుగు రాజు , నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి మన కౌశిక్ అన్న

**-సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి హుజురాబాద్ జులై 03 :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.మొత్తం లబ్ధిదారులు 29 మంది కి గాను 8,35,000 రూ ..విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు.పేద ప్రజలకు అవసరమైన సమయంలో అండగా ఉండాలన్న బాధ్యతతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నాం. ప్రతి కుటుంబం పట్ల మా వంతు కర్తవ్యం నిర్వర్తించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం అని తెలిపారు.అలాగే హుజురాబాద్ పట్టణంలో అన్ని ఇటీవల మరణించిన అలాగే అనారోగ్య సమస్య లతో బాధపడ్తున్న పలు కుటుంబాలకు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్,గందే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ముత్యం రాజు, తిరుమల్ రెడ్డి ,యాదగిరి, కుమార్, కొంద్ర నరేష్, అనిల్, పూర్ణచందర్, కుమారస్వామి, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇమ్రాన్, రమా, కిషన్, ప్రతాప్ కృష్ణ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.